తెలంగాణ
ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ బుధవారం 25 - 11 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజిలు : 2

గురజాల షటిల్ బస్సును పునరుద్ధరించాలి

ప్రజావారధి/శాలిగౌరారం
నకిరేకల్ నుంచి ఉదయం 7 గంటలకు, సాయంత్రం 6 గంటలకు వల్లాల, శాలిగౌరారం మీదుగా గురజాల వెళ్లే ఆర్టీసీ షటిల్ బస్సును పునరుద్ధరించాలని శాలిగౌరారం మండలం గురజాల గ్రామ సర్పంచ్ ఎర్ర రోజాసుధాకర్ కోరారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి నడుస్తున్న గురజాల-నకిరేకల్ షటిల్ బస్సును ఆర్టీసీ అధికారులు అర్ధాంతరంగా రద్దు చేయడంతో ఇక్కడి ప్రయాణికులు, విద్యార్థులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బస్సు



శాలిగౌరారం మండలంలోని ఎన్నో గ్రామాల ప్రజలకు, విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ఎంతో అనుకూలంగా ఉందని, సకాలంలో సక్రమంగా నడిచే బస్సును రద్దు చేయడంతో ప్రజలు, విద్యార్థులు ఎన్నో అవస్థలు పడుతున్నారని అన్నారు. వెంటనే ఆర్టీసీ అధికారులు స్పందించి గురజాల షటిల్ బస్సును పునరుద్ధరించాలని కోరారు.

ఆకారంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ప్రజావారధి/శాలిగౌరారం
సీఎం సహాయ నిధి పేదలకు వరంగా నిలుస్తోందని కాంగ్రెస్ శాలిగౌరారం మండల మాజీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి అన్నారు. మండలంలోని ఆకారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ముగ్గురు లబ్ధిదారులకు మంజూరైన రూ.1,02,500 చెక్కులను అందజేశారు. కుంచం కృష్ణకు రూ.52,000, నిమ్మనగోటి శివకు రూ.37,500, శిరునాగుల బిక్షమయ్యకు రూ.13,000 మంజూరు కాగా వారికి చెక్కులు అందజేసి మాట్లాడారు. ఆరోగ్య సమస్యలతో ఆపదలో ఉన్నవారు సకాలంలో చికిత్స పొందేందుకు ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పార్టీలకతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎంఆర్ఎఫ్ నిధులు అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అయితగోని లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ వలిశెట్టి సైదయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రకంటి యాదయ్య, సోషల్ మీడియా కన్వీనర్ కోండ్ర కమలాకర్, వార్డు సభ్యులు రేఖల అబ్రహం, నిమ్మనగోటి రమ్యనరేష్, నాయకులు అయితగోని వెంకన్న, గోదాసు మల్లయ్య, గోదాసు భిక్షపతి, అయితగోని సైదులు, కుక్కడుపు సైదులు, కూతాటి శంకరయ్య, అయితగోని నాగరాజు, కారింగుల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిలుపు వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక

- ఆర్టీసీ బస్సులోనే సురక్షిత ప్రయాణం
- ప్రయాణికులు బస్సును సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండ డీఎం లావణ్య

నల్లగొండ నుంచి..

అడ్డగూడూరుకు నూతన బస్సు సర్వీస్ ప్రారంభం



ప్రజావారధి/శాలిగౌరారం

యాదాద్రి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రానికి నల్లగొండ నుంచి నూతన బస్సు సర్వీస్‌ను ప్రారంభించినట్టు ఆర్టీసీ నల్లగొండ డీఎం మేరీ లావణ్య తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ నల్లగొండ బస్టాండ్ నుంచి ఈ బస్సు బయల్దేరి వయా నకిరేకల్, శాలిగౌరారం, గుర్జాల, గట్టుసింగారం మీదుగా అడ్డగూడూరు వరకు నడుస్తుందన్నారు. అడ్డగూడూరులో ఈ బస్సు నైట్ హాల్ట్ చేస్తుందని, ఉదయం 5 గంటలకు అక్కడి నుంచి నల్లగొండ బయల్దేరుతుందని చెప్పారు. నల్లగొండలో మధ్యాహ్నం 12.45కి బయల్దేరి 1.15కి నకిరేకల్, 1.33కి శాలిగౌరారం, 2.35 వరకు అడ్డగూడూరుకు చేరుకుంటుందన్నారు. తిరిగి అడ్డగూడూరు నుంచి 2.50లకు నల్లగొండకు వెళుతుందని, రాత్రి 7 గంటలకు నల్లగొండ నుంచి తిరిగి అడ్డగూడూరుకు సర్వీస్ నడుస్తుందన్నారు. ఆర్టీసీ బస్సులో సురక్షిత ప్రయాణం ఉంటుందని, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు, వ్యాపారులు, రైతులు బస్సు సర్వీస్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ రూట్‌లో నూతన బస్సు సర్వీస్ ప్రారంభంతో ఈ ప్రాంత ప్రజలకు రవాణా ఇబ్బందులు తప్పుతాయని, బస్సు సర్వీస్ ప్రారంభం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చేనేత కార్మికులకు ఇందిరమ్మ బీమా కాదు..

నేతన్న బీమా పునరుద్ధరించాలి

చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు



త్రిఫ్ట్, నేతన్న భరోసా బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలి

ప్రజావారధి/మోత్కూరు

చేనేత కార్మికులకు ఇందిరమ్మ బీమా పథకం నష్టం కలిగించే విధంగా ఉందని, ఇప్పటి వరకు కొనసాగించిన నేతన్న బీమా పథకాన్ని పునరుద్ధరించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ బీమా పథకం కేవలం రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకే వర్తించే విధంగా ఉందని, దీంతో చేనేత కార్మికులకు తీరని అన్యాయం జరిగే అవకాశముందన్నారు. ఇప్పటి వరకు చేనేత బీమా జియో ట్యాగ్ కలిగి ఉండి, త్రిఫ్ట్ పథకంలో నమోదైన ప్రతి ఒక్కరికి వర్తించే విధంగా 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వరకు ఎవరైనా అకాల మరణం పొందితే రూ.5 లక్షల పరిహారం అందేదని, 59 ఏళ్లు పైబడిన వారు మరణిస్తే రూ.5 లక్షలు ఎక్షిగ్రెషియా బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చేదని తెలిపారు. ఈ బీమా చేనేత కార్మికులకే కాకుండా అనుబంధ కార్మికులకు కూడా వర్తించేదని, కానీ ప్రస్తుతం ప్రభుత్వం తీసుకొచ్చిన ఇందిరమ్మ బీమాతో చేనేత కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. గతంలో మాదిరిగా చేనేత బీమా పునరుద్ధరించాలని, లేని పక్షంలో ఇందిరమ్మ బీమాను కూడా రేషన్ కార్డుతో నిమిత్తం లేకుండా జియో ట్యాగ్ కలిగిన మగ్గం నేసే వారితో పాటు అనుబంధ కార్మికులకు కూడా వర్తించే విధంగా సవరించాలని కోరారు. 2024లో ప్రవేశ పెట్టిన నేతన్న భరోసా పథకం సంవత్సరానికి రూ.24 వేల చొప్పున నాలుగు విడతలుగా కార్మికుల ఖాతాల్లో జమ చేస్తామని, కేవలం ఒక్కసారి మాత్రమే జమ చేసి దాదాపు రెండు సంవత్సరాలుగా బకాయి ఉందని, వెంటనే నేతన్న భరోసా, త్రిఫ్ట్ బకాయిలను విడుదల చేసి కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. చేనేత నాయకులు పున్న వెంకటేశం, ఎల్లే సనత్ కుమార్ ఆయన వెంట ఉన్నారు.